తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
03 మార్చి 2026
పేజీలు : 8
Follow :





## పుష్కర ఏర్పాట్ల ప్రతిపాదనలు ప్రణాళిక బద్ధంగా ఫైనల్ చేయాలి

**2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, మార్చి 02 (జనంసాక్షి) :**
గోదావరి పుష్కరాలకు సంబంధించి జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల పై ప్రతిపాదనలు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై లిరామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝూలి తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, పార్కింగ్,ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో గోలివాడ, మంథని, గోదావరిఖని, సుందిళ్ల వంటి ప్రాంతాలలో గోదావరి నది ప్రవాహం ఉంటుందని అక్కడ చెయ్యాల్సిన ఏర్పాట్లు పై ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని, ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీసీపీ రాం రెడ్డి, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా ముందస్తు "హోలీ" సంబరాలు

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, మార్చి 02 (జనంసాక్షి):**
హోలీ పండుగ రంగుల పండుగగా పిలవడం జరుగుతుందని ఈ పండుగ ద్వారా ఐక్యత ఏర్పడుతుందని కులమతాలకు అతీతంగా చాలా గొప్పగా నిర్వహించుకునే పండుగలో ఇది ఒకటని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో, కరీంనగర్ లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ లో, అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణాలలో నిర్వహించినటువంటి ముందస్తు హోలీ వేడుకలకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫాల్గుణ పౌర్ణమి రోజున హోలీ పండుగను మన దేశంలోనే కాకుండా ఇతర దేశాలలో సైతం చాలా వైభవంగా ఆకాశమే హద్దుగా చాలా గొప్పగా కుటుంబ సభ్యుల ఆనందోత్సవాల నడుమ జరుపుకుంటారని వారు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా ఫాల్గుణ పౌర్ణమిని జరుపుకుంటారని రంగులు చల్లుకుంటూ హోలికా దహనం చేస్తూ కుల మతాలు భేదం లేకుండా ఆనందోత్సవాలతో హోలీకి ముందు హోలీ కి ముందు రాత్రి దుష్టశక్తులను నాశనం చేయడానికి భోగి మంటలు వెలిగిస్తారని, సామాజిక ఐక్యతను ప్రదర్శించడానికి ఇది గొప్ప వేదికగా వాడుకుంటారని వారు చెప్పారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి ఫలితాలు, కార్యక్రమాలు ఆలోచింపచేసాయి ప్రధానంగా హోలీ భళే..భళే హోలీ నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ప్రాంగణాన్ని చక్కగా అలంకరించి పండగ వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 113 దరఖాస్తులు

**దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 2 (జనంసాక్షి)**
ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ,జడ్పీ సీఈఓ చందర్ లతో కలిసి అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు.ఈ సందర్భంగా 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన భూ సమస్యలు, పెన్షన్ , ఇందిరమ్మ ఇళ్లు, తదితర వాటి పై అర్జీలు స్వీకరించడం జరిగిందని అన్నారు. సంబంధిత అధికారులు అర్జీదారుని సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, తహసీల్దార్లు, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

## సైబర్ నేర బాధితులకు ఊరట

**❑ ఉచిత ప్రభుత్వ న్యాయ సహాయం అందజేత ❑కోల్పోయిన సొమ్మును తిరిగి పొందేందుకు లీగల్ ఎయిడ్' సేవలను అందుబాటులోకి: జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**
కామారెడ్డి జిల్లా పరిధిలో సైబర్ నేరాల బారిన పడి ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం మరియు జిల్లా న్యాయ విభాగం సంయుక్తంగా కీలక చర్యలు చేపట్టాయి.



మిగతా 6లో

## ఆనందానికి చిరునామాగా నిలిచిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "అనంతార"

**అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి..**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 2 (జనంసాక్షి):**
విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటి లో పాల్గొనేందుకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా విద్యలో రాణించడమే కాకుండా సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ నెక్స్ట్ మైదానంలో వేడుకగా నిర్వహించి నటువంటి "అనంతార" పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. వేడుకల ప్రారంభోత్సవానికి ముందు వారు సాంప్రదాయాన్ని పాటిస్తూ చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని ఆచరించి జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి వేడుకలను విద్యార్థులకు కేరింతల మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు తప్పనిసరిగా క్రమశిక్షణను అనపర్చుకోవాలని, క్రమశిక్షణ ద్వారా అనేక విజయాలను సొంతం చేసుకోగలుగుతారని వారు అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థులను మొబైల్ ఫోన్స్ కు దూరంగా ఉంచాలని, మొబైల్ ఫోన్స్ ద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని విచారం వ్యక్తం చేస్తూ తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలు చదవాలని, తల్లిదండ్రుల మార్గదర్శకాలను పాటించి ఉన్నత శిఖరాలకు అధిరోహించే విధంగా ఉత్తేజ పరిచాలని వారు సూచించారు. విద్యార్థులు తరగతి గదిలోని విషయాలను సమగ్రంగా విశ్లేషణాత్మకంగా నేర్చుకొని పట్టు సాధించాలని కోరారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు ఆలోచింపచేసాయి. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

**❍కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**
**❍నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**
**❍మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీసు బృందాల ఏర్పాటు**



**కరీంనగర్ బ్యూరో, మార్చి 02 (జనంసాక్షి):**
రంగుల పండుగ హోలీని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా ప్రజలకు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సౌహార్దానికి, సోదరభావానికి ప్రతీక అని, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో చట్టబద్ధంగా వేడుకలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కమిషనరేట్ పరిధిలో సూచనలు జారీ చేశారు. చర్మం, కళ్లకు హాని చేసే రసాయనిక రంగులను కాకుండా, సహజ సిద్ధమైన రంగులను మాత్రమే వాడాలని, ఇతరుల అనుమతి లేకుండా వారిపై రంగులు లేదా నీరు చల్లడం నేరమని, మహిళలు, వృద్ధులు, పిల్లల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని బలవంతంగా రంగులు పూసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధం, మోటార్ సైకిళ్లపై ట్రిపుల్ రైడింగ్, మితిమీరిన వేగం, స్టంట్లు చేసే వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, హోలీ సాకుతో ఈవ్-టీజింగ్ లేదా మహిళలను వేధించే వారిపై నిఘా ఉంచడానికి ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించారని తెలిపారు. అనుమతి లేకుండా డీజే, సౌండ్ సిస్టమ్స్ వాడకూడదని, నిర్ణీత శబ్ద పరిమితులను మించరాదని, సోషల్ మీడియాలో పుకార్లు వ్యాప్తి చేసినా, మతపరమైన ఉద్రిక్తతలు పెంచే పోస్టులు పెట్టినా ఐటీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షించబడతారని, హోలీ కార్యక్రమాలు నిర్వహించే వారు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ముందస్తు అనుమతి పొందాలని, వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా లేదా అత్యవసర సహాయం కావాలన్నా వెంటనే 'డయల్ 100' కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కమిషనర్ కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి సురక్షితమైన హోలీ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ



**గన్నేరువరం, మార్చి 02 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో ఈజీఎస్ (ఉపాధి హామీ) పనుల్లో భాగంగా ప్రభుత్వం జారీ చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం ఎన్.ఎం.ఎస్ యాప్ అటెండెన్స్ లో, ఈ కేవైసీ ఫేస్ అటెండెన్స్ విధానం అమలు చేయగా గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ పర్యవేక్షించారు. ఉపాధి కూలీలకు అవసరమైన సూచనలు చేస్తూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్మికులు ప్రతిరోజు హాజరు నమోదు సమయంలో ఫేస్ అటెండెన్స్ తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు న్యాలపట్ల పరశురామ్ గౌడ్, సొల్లు హరీష్, కొరివి నగవ్వ, బూట్ల శ్రీలత, లింగంపల్లి రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి, కార్యదర్శి పిట్టల రాజేష్, పుష్ప, తిరుపతి, సత్తయ్య పాల్గొన్నారు.

# రేచపల్లి సర్పంచ్ జిల్లా ఎస్పీకి వినతి

## గ్రామంలో పోలీస్ అవుట్ పోస్టును గ్రామ పంచాయతీకి అప్పగించాలి



**మార్చి 02 (జనంసాక్షి):** సారంగాపూర్ మండలంలోని రెచ్చిపెల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పోలీస్ అవుట్ పోస్ట్ భవనాన్ని గ్రామపంచాయతీ అప్పగించాలని గ్రామ సర్పంచ్ భాష మహేష్ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గత 30 సంవత్సరాలుగా వినియోగంలో లేని ఈ భవనం ప్రజలకు ఉపయోగ లేకపోవడమే కాకుండా భద్రత సమస్యలకు దారి తీసే ప్రమాదం ఉందని తెలిపారు. 1986లో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం మీరు ఉపయోగంగా ఉండడంతో పాటు సంబంధిత పనులు కూడా చెల్లించబడడం లేదని అన్నారు. ప్రజా ప్రయోజన దృశ్య భవనాన్ని గ్రామపంచాయతీకి అప్పగిస్తే పాత నిర్మాణాన్ని తొలగించి అదే స్థలంలో ఆధునిక సదుపాయాలతో పాటు నూతన గ్రంథాలయాన్ని నిర్మించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రేచపల్లి గ్రామ పాలకవర్గం నిర్ణయించినట్లు సర్పంచ్ మహేష్ తెలిపారు. ఈ మేరకు తగిన అనుమతులు మంజూరు జిల్లా ఎస్పీకి ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు.

## మైదంబండ గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



**ముత్తారం మార్చి 02(జనంసాక్షి)** పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన బియ్యని ఓడమ్మ అనే లబ్ధిదారికి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివ కుమార్ సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు.ఆస్పత్రి ఖర్చులకోసం ఒదమ్మా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో ఓదమ్మాకు రూ.62,000 వేలు, సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయి.వీటికి సంబంధించిన చెక్కును బాధితురాలుకి సోమవారం అందజేసినట్టు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శివ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం సహాయనిది పథకం పేదలకు వరం లాంటిదని ఆయన అన్నారు.ఇందుకు సహకరించిన మంత్రి శ్రీధర్ కు బాధ్యత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పిట్టల రామస్వామి ,యువజన కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బియ్యని రాజేందర్,నాయకులు బియ్యని రాజబాబు, కలవేనశంకర్,రేకుంట్ల రాజు, బియ్యని నరేష్, ధార శంకర్,తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఐడీఓసీలో అధికారికంగా శ్రీపాదరావు జయంతి



**నిజామాబాద్ బ్యూరో, మార్చి 02 :(జనంసాక్షి)** శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యం సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా శ్రీపాదరావు అందించిన సేవలను స్మరిస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్(ఎల్ బి), మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్, డి ఆర్ డి ఓ సాయ గౌడ్, మరియు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పవన్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మైలారం నుండి సప్తగిరి కాలనీ వరకు మానేరు పైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

## బ్రిడ్జి జేపీసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్



**గన్నేరువరం, మార్చి 02 (జనంసాక్షి):**బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఆహ్వానం మేరకు గన్నేరువరం మండలంలోని మైలారం మైసమ్మ గుట్ట ప్రాంతాన్ని మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైలారం నుండి సప్తగిరి కాలనీ వరకు మానేరు పైన బ్రిడ్జి నిర్మించడం వల్ల అన్ని గ్రామాలకు ప్రయోజనం చేకూరుతుంది అని తెలిపారు. అలాగే ఇట్టి బ్రిడ్జి నిర్మాణం మైలారం మైసమ్మ గుట్ట నుండి సప్తగిరి కాలనీ స్మశాన వాటిక వరకు జరగాలని సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వారి వారి గ్రామ పంచాయతీల తీర్మాణాలు బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కి అందజేశారు. అలాగే బ్రిడ్జి నిర్మాణం వేరే చోట చేపట్టినట్లయితే ప్రజా పోరాటానికి సిద్ధం అని తెలియజేసారు. మైలారం మైసమ్మ గుట్ట నుండి సప్తగిరి కాలనీ స్మశాన వాటిక వరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఇటీవల వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదలను సర్పంచ్లకు అందజేశారు. ఈ సందర్భంగా సంపతి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ సోమవారం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు మైలారం నుండి సప్తగిరి కాలనీ వరకు మానేరు పైన బ్రిడ్జి నిర్మాణానికి మద్దతుగా గ్రామపంచాయతీ తీర్మానం చేయటం అనేది బ్రిడ్జ్ జేఏసీ ఉద్యమానికి, మెజారిటీ ప్రజాభిప్రాయానికి ఎంతో బలం చేకూరిందని అన్నారు.

మైలారం,కరీంనగర్ (సప్తగిరి కాలనీ) బ్రిడ్జి నిర్మాణం జరగటం వలన ప్రయోజనాలు.. మానేరు డ్యామ్ నిర్మాణానికి భూములుకోల్పోయిన వారు ఎక్కువ మంది ఇక్కడివారే కాబట్టి వాళ్లకు న్యాయం చేసినట్లువుతుంది. అలాగే డ్యామ్ నిర్మాణానికి ప్రభుత్వం సేకరించిన మునగకుండా ఉన్న వందలాది ఎకరాలు ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకోవచ్చు. గన్నేరువరం మండల ప్రజలకు కరీంనగర్ కేవలం 7 కిలోమీటర్ దూరంతో చాలా దగ్గర అవుతుంది. మైలారం నుండి బెజ్జంకి రూట్లో ఇది వరకే కేంద్ర ప్రభుత్వం తరపున కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన డబుల్ రోడ్ నిర్మాణం జరుగుతుంది. కాబట్టి ఈ రూట్ లో హైదరాబాద్ వెళ్లే కరీంనగర్ ప్రజలకు సుమారు 30 కిలోమీటర్లు దూరం తగ్గుతుంది. స్వయంభు మల్లికార్జున స్వామి, స్వయంభు మానసా దేవి, స్వయంభు లక్ష్మి గణపతి ఆలయాలు దర్శించుకునే భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది. ఇక్కడ ఇది వరకే ప్రభుత్వం ఆదీనంలో ఉన్న భూములు ఉన్నవి కాబట్టి అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి భూమి సేకరించవలసిన అవసరం ఎక్కువగా ఉండదు అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆర్ అండ్ బి అధికారులు మెజారిటీ ప్రజల, ప్రజా ప్రతినిధుల అభిప్రాయానికి విలువ ఇస్తూ అందరికీ ఉపయోగపడే విధంగా మైలారం నుండి సప్తగిరి కాలనీ వరకు మానేరు పైన బ్రిడ్జ్ నిర్మించాలని కోరారు. ..లేని పక్షంలో పోరాటం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు మాదరి శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ, జంగిటి ప్రకాష్,సామ రాజిరెడ్డి,కన్నె చంద్రయ్య, నందికొండ అంజిరెడ్డి, నాయకులు గాలిపెల్లి శంకర్,ఆకుల సంతోష్, రేపాక బాబు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాత,అజాత శత్రువు మాజీ సభాపతి శ్రీపాదరావు



**రామగుండం మేయర్ మహంకాళి స్వామి**

**ఘనంగా స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు**

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 02 (జనంసాక్షి) :** అభివృద్ధి ప్రధాత, అజాత శత్రువు మాజీ సభాపతి శ్రీపాదరావుయని రామగుండం మేయర్ మహంకాళి స్వామి అన్నారు. పట్టణములో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. షాపింగ్ కాంప్లెక్స్ వెనుకాల గల స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహానికి మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ స్వామి మాట్లాడుతూ ఈ ప్రాంతానికి స్వర్గీయ శ్రీపాదరావు ఎనలేని సేవ చేశారని, ఈ ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అలాగే తన తండ్రిబాటలో నడుస్తూ ప్రజలకు అంకితమై రాష్ట్ర ఐటీశాఖ మంత్రిగా శ్రీధర్‌బాబు కుల, మత బేధాలకు అతీతంగా సేవలందిస్తు రాష్ట్రాన్ని ముందకు నడుపుతున్నారని కొనియాడారు. శ్రీధర్‌బాబు అనుబంధమున్న ప్రతి నాయకుడు శ్రీపాదరావును గురువుగా, దైవంగా భావించి వారిని అనుసరిస్తున్నారని నేటి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రూపులుగా విడిపోకుండా ఐక్యమత్యంతో పని చేసి ప్రజలకు తమ సేవలను అందిస్తూ వారి గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఆనంతరం మేయర్‌ని, డిప్యూటీ మేయర్‌ని పలువురు శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. జీ. రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పోరేటర్లు బీ. శంకర్‌నాయక్, అనుము స్వరూపరా ములు, దేవనపల్లి చక్రపాణి, మారెల్లి సుశీలారాజిరెడ్డి, నాయకులు జక్కుల దామోదర్‌రావు, నాచగోని దశరథమ్‌గౌడ్, గడ్డం తిరుపతియాదవ్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బండ రమేష్ రెడ్డి, ఇరికి మహేష్,చిలుముల అవినాష్, మోతుకు అవినాష్, మహమ్మద్ శంషోద్దీన్, సల్లాద్దీన్, మషుక్‌రబ్బానీ, మెరుగు రాజేశ్, రాకేష్, సార య్యనాయక్, మేకల అజయ్, ఇరికిరాజేశ్వరీ ు పాల్గొన్నారు.

# బచ్‌పన్ పాఠశాలలో ముందస్తు హోళీ సంబరాలు



**యైటింక్లయిన్ కాలని మార్చి 02 (జనంసాక్షి) :** పారిశ్రామిక ప్రాంతంలోని బచపన్ పాఠశాలలో సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ హోళీ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో జరిగిన హోళీ వేడుకల్లో హెచ్‌ఎం సుధారాణి, చిన్నారులతో కలిసి హోళీ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ...హోళీ అనేది ప్రధానంగా భారతదేశంలో వసంత రాకను, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే శక్తివంతమైన పండుగ యని విద్యార్థులకు సూచించారు.. ఇది పౌరాణిక ప్రాముఖ్యతను కలిగి ఉందని, ముఖ్యంగా ప్రహ్లాదుడు తన రాక్షస తండ్రి హిరణ్య కశిపుపై సాధించిన విజయం, భక్తి, మంచి ప్రబలంగా ఉందని, ఈ పండుగ రాధ కృష్ణుల ప్రేమను కూడా జరుపుకుం టుంద న్నారు. ప్రతి సంవత్సరం హోళీని హిందూమతం అనుచరులు మార్చి నెలలో ఉత్సాహంతో జరుపుకుంటారని, ఈ పండుగను జరుపుకునే ప్రజలుతమ కష్టాలను మరచిపోయి ఈ పండుగలో సోదరభావంతో జరుపుకుంటారని తెలిపారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయ బృందం లతశ్రీ, హారిక, అనూష,, పిఈటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకే వన్నెతెచ్చిన మనోన్నత వ్యక్తి శ్రీపాదరావు



సుల్తానాబాద్,మార్చి 02(జనంసాక్షి) : రాజకీయాలకే వన్నెతెచ్చిన మహోన్నత గొప్ప వ్యక్తి స్వర్గీయ శ్రీపాదరావు అని, శ్రీపాదరావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను, స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో, స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ శ్రీపాదరావు కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నేతగా, ఓటమెరుగని నాయకునిగా తనదైన ముద్ర వేసుకొని, కాంగ్రెస్ పార్టీలో బడుగు బలహీన అట్టడుగు వర్గాల కోసం కృషి చేసిన మహోన్నత గొప్ప నాయకుడని కొనియాడారు. శ్రీపాదరావు ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, తన అడుగుజాడల్లో తనయుడు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంత్రిగా రాష్ట్ర సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. శ్రీపాదరావు తన రాజకీయ చతురతతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన నాయకుడని, ప్రజల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి చేస్తూ, ప్రజల పక్షాన నిలబడుతూ తన ప్రాణాలను సైతం విడిచారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాశరావు, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, కాంగ్రెస్ పార్టీ,రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, అమ్రి శెట్టి రాజలింగం, అమ్రిశెట్టి తిరుపతి, సర్పంచ్ శ్రీరంగారావు, కౌన్సిలర్లు చింతల రాజు, తొర్రి కొండ ప్రభాకర్, సిద్ధ తిరుపతి, గాజుల రాజమల్లు, రఫిక్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, ము స్త్యాల రవీందర్, నారాయణపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు మండల రమేష్, గొల్లపల్లి మాజీ సర్పంచ్ బండారి రమేష్, చిలుక రాజేశం తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెస్‌లో పనిచేసే అసిస్టెంట్ హెల్పర్లకు పదోన్నతులు కల్పించాలి

## అసిస్టెంట్ హెల్పర్ల అధ్యక్ష, కార్యదర్శులు

## 72 గంటల పాటు విధుల బహిష్కరణ




**సిరిసిల్ల టౌన్ మార్చి 2 (జనం సాక్షి)**సెస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్స్, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో చేస్తున్న జాప్యానికి నిరసనగా 72 గంటలు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కే ఈశ్వర్ రావు, నలువాల స్వామి లు పేర్కొన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సెస్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్లు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సెస్ ఎండికి ఐదుసార్లు వినతి పత్రాలు ఇచ్చినా ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదని వారు పేర్కొన్నారు. ప్రతి నెల ఇచ్చే ఎఫ్, టి, ఏ గత ఎనిమిది మాసాల నుంచి ఆపివేశారని 2025 సెప్టెంబర్ నెలలో ఇవ్వాల్సిన యాన్యువల్ ఇంక్రిమెంట్ ఇవ్వలేదని, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబ సభ్యులను రెగ్యులరైజ్ చేయలేదని, సెస్ లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు లీవ్ ఎన్కాష్మెంట్ విధానం అమలు చేయడం లేదని వారు పేర్కొన్నారు. ఏ హెచ్ లుగా పిలువబడే కార్మికులందరూ ఐటిఐ ఎలక్ట్రికల్ చేసిన వారేనని టెక్నికల్ గా చూస్తే వారందరూ టెక్నీషియన్సే నని సెస్ లో మాత్రం అసిస్టెంట్ హెల్పర్లు అని పిలవడం వలన కార్మికుల ఆత్మ గౌరవాన్ని అవమానించడమేనని వారు అన్నారు. అసిస్టెంట్ హెల్పర్ అనే పేరు పెట్టి అతి తక్కువ వేతనాలు ఇవ్వడం వంటి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని వారు వివరించారు. సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 11 నుంచి ఈ నెల 14 వరకు 72 గంటలు విధులు బహిష్కరిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ 72 గంటల్లో వివిధ రూపాల్లో నిరసనలు కూడా తెలియజేస్తామని, ఇప్పటికైనా సెస్ చైర్మన్, సెస్ ఎం డి లు కలిసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ తో సంప్రదింపులు చేసి సమస్యలు పరిష్కరించాలని అనిల్ కుమార్, కార్యదర్శి ఎస్ శ్రీనివాసరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర మల్లేశం, కోశాధికారి ఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత.. అజాతశత్రువు శ్రీపాదరావు

## నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని జనంసాక్షి :**అభివృద్ధి ప్రదాత, అజాత శత్రువు మాజీ సభాపతి శ్రీ పాదరావు అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. సోమవారం శ్రీపాద రావు జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి ఆయన చేసిన సేవలను ,పని తీరును తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, నాటి ముఖ్యమంత్రి ఎన్. టి.రామారావు కొనియాడారని అన్నారు. సర్పంచ్ స్థాయి నుండి సభా పతి స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడు మన జిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఎల్లంపల్లి ప్రాజెక్టు కు శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు గా నామకరణం చేయడం జరిగిందని అన్నారు. శ్రీ పాద రావు వారసుడిగా రాజకీయాల్లో అడుగిడిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు కూడా రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తూ , పరిశ్రమల స్థాపనకు లక్షల కోట్ల రూపాయలు విదేశీ పెట్టుబడులు తెస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. వారిని ఆదర్శనీగా తీసుకొని రామగుండంలో తమ పాలన కొనసాగుతునీదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, నగరపాలక సంస్థ ఎస్ ఇ గురువీర, ఇ ఇ రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు గోదావరిఖని బస్ స్టాండ్ ఎదుటగల శ్రీ పాద రావు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# స్పెల్ బీ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల సత్తా

## విద్యార్థులను అభినందించిన చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్



**సుల్తానాబాద్,మార్చి 02(జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి స్పెల్ బి పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో మార్చి1న నిజామాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పెల్‌బీ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను ప్రదర్శించారు.ఈ పోటీల్లో కేటగిరీ1లో ఎం. సంచిత్, కేటగిరీ 2లో వి. తనీష్ రావు,ఎం.సాహితి పాల్గొన్నారు. 3వ తరగతికి చెందిన ఎం. సంచిత్ రాష్ట్ర స్థాయి స్పెల్ బీ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకుని ప్రథమ స్థానంలో నిలిచాడు.కేటగిరీ 2లో వి. తనీష్ రావు, ఎం. సాహితి “రైజింగ్ స్టార్” అవార్డులు దక్కించుకున్నారు. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన సంచిత్‌కు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక లభించింది. వచ్చే ఆదివారం మార్చి 8న హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని విజేతలను అభినందిస్తూ వారి పురోగతికి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# టాక్సీ కార్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**సుల్తానాబాద్, మార్చి 02(జనంసాక్షి) :** టాక్సీ కార్ ఓనర్స్ అసోసియేషన్ సుల్తానాబాద్ నూతన కమిటీని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా ఎమ్మెల్యే విజయ రమణారావు. శ్రీ ఆంజనేయ టాక్సీ అధ్యక్షులుగా అనుమాల బుచ్చయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా కొల్లూరి సంపత్, ఉపాధ్యక్షులుగా ఐట్ల రాజశేఖర్ (సాగర్) కోశాధికారిగా అడి చర్ల పవన్ కుమార్, ఉప కార్యదర్శి ఆరేపల్లి రాహుల్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగా ఎన్నికైన అనుమాల బుచ్చయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి అప్పగించినందుకు, టాక్సీ కారు ఓనర్స్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి బుచ్చయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్‌లను ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నేత సయ్యద్ మస్రత్



**సుల్తానాబాద్,మార్చి 02(జనంసాక్షి) :** ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో నూతన మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన బిరుదు రాధాకృష్ణను, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్లను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సయ్యద్ మస్రత్ తమ నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిసి భో కే అందజేసి, శుభాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సయ్యద్ మస్రత్ మాట్లాడుతూ, మాజీ దివంగత పెద్దపల్లి ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు తనయుడు రాధాకృష్ణ,ను ఎమ్మెల్యే విజయ రమణారావు ఇచ్చిన మాటకు కట్టుబడి మున్సిపల్ చైర్ పర్సన్ గా నియామకం చేయడం పట్ల సుల్తానాబాద్ మున్సిపల్ ఎంతో అభివృద్ధి పథంలోకి దూసుకుపోతుందని అన్నారు. అంతేకాకుండా సీనియర్ కాంగ్రెస్ నేత అంతటి అన్నయ్య గౌడ్ సతీమణి పుష్పలత మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికవ్వడం తో గత రెండు సార్లు సర్పంచ్గా ఎన్నికై చేసిన అభివృద్ధి, తిరిగి అభివృద్ధికి బాటలు వేస్తుందని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# కాముడి దహనం కొరకు ఏర్పాట్లు

## మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ



**సుల్తానాబాద్,మార్చి 02(జనంసాక్షి) :** సోమవారం పాత జెండా వద్ద జరగనున్న కాముడి దహనం కొరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. కావలసిన పిడికెలు, కట్టెలను మున్సిపల్ సిబ్బంది సేకరించి కాముడీ దహనం కొరకు ఏర్పాటు చేశారు.

# బషీరాబాద్‌లో ఈసీసీఈ డే ప్రోగ్రామ్



**కమ్మర్పల్లి మార్చ్02(జనంసాక్షి)** మండలంలోని బషీరాబాద్ గ్రామంలో సోమవారం రోజున ఈసీసీఈ డే ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని అంగన్వాడీ టీచర్స్ మంజుల,అరుణమాల తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బైకాన్ జమున మహేష్,ఉపసర్పంచ్ భూమేశ్వర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు మరియు మూడు సంవత్సరాల నిండిన పిల్లలకు అక్షరాభ్యాసం 6 నెలల నుండిన పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆటపాటలు పరిశుభ్రత చేతులు కడుక్కోవడం పరిసరాలు శుభ్రత పై అవగాహన పౌష్టికాహారము అంగన్ వాడీ లో అందించే పౌష్టికాహార ప్రాముఖ్యత పిల్లలు శారీరక ఎదుగుదల పిల్లలకు చదువు పట్ల ఆసక్తి పెంచే విధంగా ప్రత్యేక శుద్ధ తీసుకుంటున్నట్టు పిల్లల తల్లిదండ్రులకు అంగన్వాడి టీచర్స్ వివరించారు. అలాగే హోలి పండగ విశిష్టతను పిల్లలకు వివరిస్తూ సహజ సిద్ధమైన రంగులతో ఘనంగా హోలీ నిర్వహించారు.

## టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అడ్హక్ కమిటీ కన్వీనర్‌గా జీవన్ బాబు



**గోదావరిఖని, జనంసాక్షి :**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) రాష్ట్ర కమిటీ పెద్దపల్లి జిల్లా అడ్హక్ కమిటీని పునర్వ్యవస్థీకరించింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా అడ్హక్ కమిటీ కన్వీనర్‌గా సీనియర్ జర్నలిస్టు నిట్టూరి జీవన్ బాబు, కో–కన్వీనర్లుగా పుల్లూరి నర్సింగరావు, తాటిపల్లి రజిత, తుడి నాగరాజు ను నియమించినట్లు రాష్ట్ర నాయకత్వం ప్రకటించింది. జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేయడం, జర్నలిస్టుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం, సభ్యత్వ విస్తరణపై దృష్టి సారించడం ప్రధాన లక్ష్యంగా ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల ఐక్యత, హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా పనిచేయాలని రాష్ట్ర కమిటీ సూచించింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిట్టూరి జీవన్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పెద్దపల్లి జిల్లాలో టిడబ్ల్యూజెఎఫ్ ను మరింత క్రియాశీలకంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఎల్.ఎల్.బి సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని వినతి

### జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్



**కరీంనగర్ టౌన్, మార్చి 2 ( జనం సాక్షి )**మార్చి 5 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరిగే ఎల్ .ఎల్. బి 5 వ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ రిజిస్టర్ సతీష్ కుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది . రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు ఉండటం వలన విద్యార్థుల కు ఇబ్బందికరంగా ఉంటుంది. కావున పరీక్షల సమయం ఉదయం పది గంటల నుండి మధ్యానం ఒంటి గంట వరకు మార్చి ఇరవై తేదీ నుండి పరీక్షలు నిర్వహించాలని రిజిస్టర్ సతీష్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్, అహ్మద్ లయీఖ్ ఖాద్రీ ,మొహమ్మద్ కలిమొద్దీన్ ,మొహమ్మద్ సలీం అబ్దుల్ బారీ ఎండీ బషీర్ ఆరిఫ్ ఖాన్ లు ఉన్నారు.

## మాన్ పూర్‌లో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 89 వ జయంతి వేడుకలను పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని శ్రీపాద రావు విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ముత్తారంలో స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు



**ముత్తారం మార్చి 02(జనంసాక్షి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో శాసనసభకు వన్నె తెచ్చిన నేత స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు అని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం అన్నారు. శ్రీపాద రావు జయంతి సందర్భంగా సోమవారం ముత్తారం మండలం కేషన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వర్గీయ శ్రీపాద రావు అనేక ప్రజలకు సేవలు అందించారని,ఆయన రాజకీయ ప్రస్థానంలో మొదటిగా సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై తదుపరి మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికైయ్యారని చెప్పారు. 1984 ఎన్నికల్లో మొదటి సారి మంథని నుంచి శాసన సభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి 3 సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. 1994 లో ఓటమి పాలు అయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవలు అందించడం అలాగే 1999 ఏప్రిల్ 13 న మహాదేవపూర్ మండలం అన్నారం వెళ్లి వచ్చే అటవీ మార్గంలో ఆయన మృత్యువు నక్సల్స్ రూపంలో విగత జీవిని చేసిందని ఈ సంఘటన రాష్ట్రాన్ని కుదిపివేసింది. ఈ సందర్భంగా వారు అన్నారు. కాంగ్రేస్ పార్టీ నాయకులు ఆ మహనీయుని గురించి మండల,గ్రామ ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కలిపిస్తూ శ్రీపాద రావు జీవిత చరిత్రను ప్రజలకు తెలపాలని వారు కోరారు. అనంతరం మండలంలోని కాంగ్రేస్ పార్టీ నాయకులకు మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య,సర్పంచ్లు మెంగని సమత తిరుపతి,చొప్పరి సంపత్,చిలువేరి జ్యోతి లక్ష్మణ్, అన్నపూర్ణ ఉపేందర్,గాధం శ్రీనివాస్,కొల విజయ్, తాటిపాముల శంకర్,రాపెల్లి రామన్న, నూనెటి కృష్ణ,అల్లం కుమారస్వామి,వాజీద్ పాషా,దాసరి చంద్రమౌళి,కొండల్ రెడ్డి,ప్రశాంత్ తోపాటు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఏషియన్ పెయింట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు తలకిందులుగా నిరసన

## 14 వ రోజు కి చేరిన సమ్మె





**కరీంనగర్ టౌన్, మార్చి 2 (జనం సాక్షి)** సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ...... గత 14 రోజులు నుంచి సమ్మె చేస్తున్నటువంటి ఏషియన్ పెయింట్ ట్రాన్స్పోర్ట్ డ్రైవర్ల సమస్యలపై యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఈరోజు తలకిందులుగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది తెలిపారు, ఏషియన్ పెయింట్ గోదాంలో వెంకట్ లాజిస్టిక్ దుబ్బ నాగభూషణం ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీల వద్ద 10 సంవత్సరాల నుండి 60 మంది డ్రైవర్స్ తమ సొంత వాహనాలు పెట్టీ సరఫరా పనితో పాటు హమాలి లోడింగ్ అన్లోడింగ్ పనులు చేస్తున్నారని ఇప్పటివరకు ఆ యొక్క వాహనాలకు అగ్రిమెంట్ లేకపోవడం నిబంధనలకు విరుద్ధం డ్రైవర్ల తో లోడింగ్ అన్లోడింగ్ హమాలీ పనులు చేయిస్తూ హమాలి చార్జీలు చెల్లించకుండా వెంకట్ లాజిస్టిక్ నాగభూషణం ట్రాన్స్పోర్ట్ ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు మోసం చేస్తున్నారని, బానిస లాగా చూస్తున్నారని, మాకు శ్రమ దోపిడి ,వెట్టి చాకిరి విముక్తి కల్పించాలని కోరారు, వెంటనే ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలూ 60 వాహనాలకు అగ్రిమెంట్ చేయాలని , నెలకు ఒక వాహనం మీద రూ.2800/- రూ"ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీలు తీసుకోవడం వల్ల ఏజెన్సీలు లాభాలు పొందుతున్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కీసర మల్లేశం మాట్లాడుతూ మా డ్రైవర్ల సమ్మె ఈరోజు 14 వ రోజు కి చేరుకుంది సమ్మె డిమాండ్ల పట్ల వ్యవహరిస్తున్న ది వరంగల్ , హైదరాబాదు ఇతర జిల్లాలలో ఉన్నటువంటి ఏషియన్ పెయింట్ గోదాములలో డ్రైవర్లకు లోడింగ్ అన్లోడింగ్ చార్జీలు చెల్లిస్తున్నారు , ఏషియన్ పెయింట్ కంపెనీ వాళ్ళు హమాలి కిలోమీటర్స్, డ్రైవర్లకు బెటా ,అన్ని సౌకర్యాలు అందిస్తున్నారు, కానీ ట్రాన్స్పోర్ట్ యజమాన్యం డ్రైవర్లకు అందించకుండా డబ్బులు దండుకుంటుంది అని తెలిపారు. ఎసియన్ పెయింట్స్ కంపెనీ వాళ్ళు కల్పిస్తున్న అనేక సౌకర్యాలు మాకు అందించకుండా తీరని అన్యాయానికి గురి చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. సరుకు లోడింగ్ అన్లోడింగ్ పోటీగా బయట వాహనలను తీసుకొని వచ్చి డ్రైవర్లకు డ్రైవర్లకు మధ్య గొడవలు సృష్టించాలని యజమాన్యం చూస్తుంది. మా యొక్క సమస్యలు పరిష్కరించే వరకు నిరసనలు ఆందోళన ,పోరా టాలు చేస్తామని తెలిపారు, అట్లాగే డ్రైవర్లకు 10 లక్షలు ప్రమాద భీమా ఏసియన్ పె యింట్ కంపెనీ బాధ్యత తీసుకోని చేయించాలని కోరారు,ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కామల్ల మహిపాల్, కోశాధికారి ఉత్తమల్ల వెంకటేశ్ , సహాయ కార్యదర్శి మూగ తిరుపతి, లింగంపల్లి అనిల్ ,ముచ్చర్ల రాజశేఖర్, ఏ రవి ,కే మహేష్ ఏ రమేష్, సిహెచ్. రాజేష్, మహేష్, విజయ్ ,వెంకటేష్ శ్రీనివాస్, నరేష్, మధు, కళాధర్ ,శ్రీకాంత్ విజయ్, రాజు, మోహన్, రాజశేఖర్ , 40 ట్రాన్స్పోర్ట్ మంది డ్రైవర్లు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలకు వాటర్ కూలర్ వితరణ

**రుద్రంగి మార్చి 2 (జనం సాక్షి)**వేసవి కాలం విద్యార్థిని విద్యార్థుల త్రాగునీరు దృష్టిలో పెట్టుకొని స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో లైన్స్ క్లబ్ మెంబర్, పూర్వ విద్యార్థి జలగం సత్యనారాయణ రావు వారి తండ్రి జలగం కాంతారావు జ్ఞాపకార్థం పాఠశాలకు చల్లటి త్రాగునీరుకై వాటర్ కూలర్ ను లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి విద్యార్థి విద్యార్థి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మి రెడ్డి, మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బండి యాదగిరి ,వాటర్ కూలర్ దాత జలగం సత్యనారాయణ రావు,లైన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్, గడప రఘుపతిరావు, లైన్స్ క్లబ్ పాస్ట్ అధ్యక్షులు, అంబర్ శంకర్, లైన్స్ క్లబ్ ట్రెజరర్, కొమురె శవిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## టెన్త్ విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



**మంథని, (జనంసాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా సోమవారం రామగిరి మండలం చందనపూర్ హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకి పరీక్షలకి సంబందించిన మెటీరియల్ ను సర్పంచ్ కొండ మంజుల – శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పురుషోత్తం రావు, ఉప సర్పంచ్ రజిత రామ్ చందర్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది రైతులకు నీటి కరువు తెచ్చింది

## సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం



**రుద్రంగి మార్చి 2 (జనం సాక్షి)**నీటి కొరతతో ఎండిన పంటపొలాలను రైతులతో కలిసి రుద్రంగి బిఆరెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు మల్యాల లింగయ్య మాట్లాడుతూ...తనకున్న రెండు ఎకరాల వరి పంట నీరు లేక ఎండిపోయిందని నీటి కోసం 4 బోర్లు వేశానని చేరువులలో నీళ్లు లేకపోవడం భూగర్భజలాలు ఇంకిపోవడంతో బోర్లు పడలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. వెంటనే కాళేశ్వరం నీళ్లు విడుదల చేసి రుద్రంగి రైతుల పంట పొలాలను కాపాడాలని కోరాడు. అనంతరం బిఆరెస్ నాయకులు రుద్రంగి పంప్ హౌజ్ కాలువను పరిశీలించారు. సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రైతులకు నీటి కరువు తెచ్చిందని అన్నారు. బిఆరెస్ ప్రభుత్వంలో కాళేశ్వరం జలాలతో నాగరం చెరువు,అచ్చయ్య కుంట చెరువు, బతుకమ్మ కుంట,సురమ్మ చెరువులు ఎండాకాలంలో సైతం మత్తడ్లు దుకాయని అన్నారు. ఫిబ్రవరి నెలలో నీళ్లు ఇస్తామని స్థానిక ఎమ్మెల్యే చెప్పడం జరిగిందని మార్చి నెల వచ్చిన నీళ్లు మాత్రం రాలేదని అన్నారు. నీటి కొరతతో పాటు కరెంట్ కోతలు కూడా ఎక్కువయ్యాయని అన్నారు. పొట్టదశలో వరి పైరు ఉందని నీరు లేక పంటపొలాలు ఎండి పోతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం జలాలను వెంటనే విడుదల చేసి రైతుల పంట పొలాలను రక్షించాలని లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహేష్,చెప్యాల గణేష్, ఉప్పులూటి గణేష్,అల్లూరి గంగారెడ్డి, కాదాసు లక్ష్మణ్,దయ్యాల మల్లేశంలతో పాటు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మాల కార్పొరేటర్లకు ఘనంగా సన్మానం



**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక మార్కండేయ కాలనీలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ లో మాల కార్పొరేటర్లుగా గెలిచిన నెలకంటి రాము, మార్కపురి సూర్య, దొంతు శ్రీనివాస్, మెరుగు భూలక్ష్మి లను మాల సంఘం నాయకులు, టీమ్ సభ్యులు, జనవిజ్ఞాన పరిషత్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సమానించి, జ్ఞాపికలు అందజేశారు. అలాగే ఎన్ టి పి సి హనుమాన్ నగర్, గంగా నగర్ తోపాటు మాల కుల బంధువులు, ఆత్మీయులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. సన్మానం అనంతరం మాల కార్పొరేటర్లు మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ లో మాల సంఘాన్ని బలోపేతం చేసే దిశగా, మాలల ఐక్యతను చాటుదామనీ, అందుకు కార్పొరేటర్లుగా తమ సహకారం ఉంటుందని తెలిపారు. సంఘం పటిష్టత కోసం ఎవ్వరో వస్తారని ఎదురు చూడకుండా మనమే ముందుభాగన నిలిచి సంఘాన్ని బలోపేతం చేద్దామన్నారు. మాల సంఘం సభ్యులు కూడా గెలిచిన తర్వాత సన్మానించడం కాదని, ఎన్నికల్లో నిలబడిన మాల అభ్యర్థులకు అండగా నిలబడి ప్రచారం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మాల కులస్తులను ఏకం చేస్తూ అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అలాగే రామగుండం కార్పొరేషన్ లో మాల సంఘం భవన నిర్మాణానికి కూడా తమవంతు కృషి చేస్తామని మాల.కార్పొరేటర్లు హామీ ఇచ్చారు. మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాలేం మధు అధ్యక్షతన పట్టణ అధ్యక్షులు సోగాల వెంకటి, జనరల్ సెక్రటరీ మర్రి ఐలయ్య, నంది నరేష్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మాల సంఘం అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి,టీమ్ అధ్యక్షులు బద్దం డానియల్, ఉపాధ్యక్షులు అందుగుల లింగయ్య,రఘు బాబు, దాసరి రాజు, జనవిజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణ్ రావు, ఉపాధ్యకులు జూపాక పోషనీ,సీనియర్ జర్నలిస్ట్ మాదాసు రామ్మూర్తి, సహలదారులు పిట్టల వెంకటి, సీనియర్ జర్నలిస్ట్ మాదాసు రామ్మూర్తి,దాసరి రామస్వామి, నంది నగేష్,నూకల మొండి, పొన్నగంటి రాజయ్య జక్కుల నారాయణ, అందుగుల రాజేశం,దాసరి రమేష్, బొమ్మక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రబీ వరి సేకరణకు ప్రాణాళిక రూపొందించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 2 (జనం సాక్షి)**2025?26 రబీ వరి సేకరణ కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. 2025?26 రబీ సీజన్ కు సంబంధించిన వరి సేకరణ కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులు, రైస్ మిల్లుల యజమానులతో జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, సమయపాలనతో కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సాగు విస్తీర్ణం ఉత్పత్తి అంచనా, జిల్లాలో ఈ రబీ సీజన్‌లో గణనీయమైన విస్తీర్ణంలో వరి సాగు చేయబడినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా వేసిందని, హెక్టారుకు సగటు దిగుబడి ఆధారంగా మొత్తం ఉత్పత్తి అంచనా ప్రకారం, మార్కెట్ రాకపోకలు స్థానిక వినియోగం, విత్తన అవసరాలను మినహాయించి, మిగిలిన వరి మార్కెట్‌కు రానుందని. వరి మార్కెట్‌లోకి మార్చి చివరి వారంలో వస్తుందని ఏప్రిల్ మొదటి వారం లో ప్రారంభించాలని పేర్కొన్నారు. కొనుగోళ్ల వివరాలు, అవసరమైన గన్నీ సంచులు, తేమ కొలిచే యంత్రాలు, హామీ ధర చెల్లింపుల కోసం సాంకేతిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తాగునీరు, నీడ, పారిశుధ్య సదుపాయాలు కల్పించాలని, కేంద్రాలలో వైద్య సిబ్బందిని నియమించి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. తేమ శాతం నిబంధనల ప్రకారం మాత్రమే కొనుగోలు చేపట్టాలని రైతులకు చెల్లింపులు నిర్దిష్టకాలపరిమితి లో వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని, రవాణా, నిల్వ సదుపాయాలు ముందస్తుగా సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ విక్టర్, సివిల్ సప్లై అధికారి, వెంకటేశ్వర్లు, డి ఎం శ్రీకాంత్, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, రైస్ మిల్లర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతి పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణి



**మంథని, (జనంసాక్షి) :** మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతి సందర్భంగా, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ చేశారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతూ నిరంతరం శ్రమిస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికుల సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార్, కమాన్ పూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిగురు రవీందర్, గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ, ఉపసర్పంచ్ రఫీక్, వార్డ్ సభ్యులు పంజా సాయిరాం, మెడగోని సత్తెమ్మ శ్రీనివాస్, పచ్చునూరి రాజ్ కుమార్, మేరుగు కుమార్, తూటి రాజు, మల్యాల మహేష్, కొండపర్తి వినీత్, బుర్ర సిద్ధార్థ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడలపై దృష్టి పెట్టాలి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 2 (జనంసాక్షి)**విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు. సోమవారము వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజపల్లిలో ప్రధానమంత్రి సంసద్ క్రీడ మహోత్సవంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలను కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశాలతో హైస్కూల్లో గ్రౌండ్లో ఆటల పోటీలు ప్రారంభించడం జరిగిందన్నారు. వాలీబాల్, కోకో, కబడ్డీ లాంటి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ యువతకి దేశీయ క్రీడలు ఆత్మస్థైర్యానికి ఆరోగ్యానికి తొలిమెట్టుగా భావించి 2018లో ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా క్రీడా మహోత్సవం కార్యక్రమాలను ప్రారంబించి ప్రతి సంవత్సరం కూడ ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను ఒకే రకంగా స్వీకరించి ముందుకు వెళ్లాలని సూచించారు తల్లితండ్రులు పిల్లల చదివే కాకుండా క్రీడలకు కూడా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కౌన్సిలర్లు వంగల శ్రీనివాస్, మండలాల అధ్యక్షులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట వార్డ్ మెంబర్లు జనరల్ బాడీ మీటింగ్ బహిష్కరణ



**గంభీరావుపేట మార్చి02 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున గ్రామపంచాయతీ పాలకవర్గం జనరల్ బాడీ మీటింగ్ ను వార్డుసభ్యులు సభ్యులందరూ కలిసి బహిష్కరించడం జరిగింది. పాలకవర్గ సభ్యుల ఆమోదం లేకుండా పంచాయతీ నిధుల నుంచి రూ.14 లక్షలు రూపాయలు గ్రామపంచాయతీ కార్యదర్శి సర్పంచ్,ఉప సర్పంచ్, పాలకవర్గానికి తెలియకుండా డబ్బులు తీసారని వార్డు సభ్యులు అందరూ కలిసి బాడీ సమావేశాన్ని రద్దు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల వార్డు సభ్యుల తీర్మానం లేకుండా డబ్బులు ఎలా తీస్తారని, ఆరోపించారు, గ్రామపంచాయతీగాడి తప్పుతోంది. దీపం ఉండగానే చక్కదిద్దుకోవాలనే ఆలోచనలో కొందరు చేతివాటం ప్రజల సొమ్మును కాజేస్తున్నారు. పంచాయతీల సర్వతోముఖాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు పక్కదారి పడుతున్నాయి అని ఆరోపించారు ఈ కార్యక్రమంలో రెడ్డి మల్ల రాజనర్సు ఎగదండి స్వామి,,చిలుక ప్రశాంత్, ఇరవేణి నరేష్, దేవసాని కృష్ణ, కరవారి శంకర్, ఎగదండి అర్జున్, శ్రీమతి, అక్క పెల్లి శిరీష, అక్క పెల్లి లత,గొల్ల సుశాంతిక, పాల్గొన్నారు

# మీ ఆత్మీయత మరింత బాధ్యతను పెంచింది

## మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ




**సిరిసిల్ల టౌన్ మార్చి 2 (జనం సాక్షి)** సిరిసిల్లలోని నెహ్రూ నగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్లను ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్ లు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులను సన్మానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆలయం యొక్క కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి మునిసిపల్ నుండి సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి తో పాటు వైస్ చైర్మన్ దార్ల సందీప్, దూడం రజని శ్రీనివాస్, మేర్గు మంజుల శ్రీనివాస్, బొద్దుల శ్రీనివాస్, ఎర్రం వెంకటరాజం, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్, మాజీ కౌన్సిలర్ తాటిపాముల దామోదర్ లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు, పోరండ్ల సదానందం, తాటిపాముల శ్రీనివాస్, పోరండ్ల రమేష్, బూర భాస్కర్, లక్ష్మణ్, గడ్డం శ్రీనివాస్, బూట్ల మోహన్ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో చిరస్మరణీయుడు

### అజాత శత్రువు శ్రీపాదరావు

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**గోదావరిఖని జనంసాక్షి**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజర య్యారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీపాదరావు అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆయన సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా, ఎల్ఎంబీ బ్యాంకు చైర్మన్‌గా వివిధ పదవుల్లో సేవలందించారని పేర్కొన్నారు. 1983 సంవత్సరం నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలోఅప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేసినట్లు గుర్తుచేశారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టి ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. రాష్ట్రానికి ఎనలేని సేవలందించిన మహనీయుడిగా, రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువుగా ఆయన పేరు నిలిచిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఏఓ శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, సీసీహరీష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సహజ రంగుల వినియోగంపై విద్యార్థుల ర్యాలీ




**గోదావరిఖని, జనంసాక్షి** :రంగుల పండుగ అయిన హోలీ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గోదావరిఖని లో ఈసిఓ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు సహజ మరియు పర్యావరణ అనుకూల రంగుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు "సహజ రంగులే మేలు", "కృత్రిమ రంగులకు దూరంగా ఉండాలి", "హరిత హోలీ ఆరోగ్యకరమైన హోలీ" వంటి నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ర్యాలీ అనంతరం బస్‌స్టాండ్ ప్రాంతంలో ప్రజలకు సహజ రంగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం బస్‌స్టాండ్ పరిసర ప్రాంతాల్లో శాంతియుతంగా నిర్వహించబడింది. విద్యార్థులు చురుకుగా పాల్గొనడం వల్ల ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. కార్యక్రమం ముగింపులో, సహజ రంగుల వినియోగం ద్వారా సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు పర్యావరణ అనుకూల హోలీ పండుగను జరుపుకోవాలని అందరికీ పిలుపునిచ్చారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు

### సభా గౌరవాన్ని కాపాడిన మహానేత శ్రీపాద రావు

### ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్

**గోదావరిఖని, జనంసాక్షి** :ఐఎన్టీయూసీ ఆర్ జి-1 ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 89వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆర్ జి-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి ఛైర్మన్, తెలంగాణ ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజాబంధు, మంథని ముద్దుబిడ్డ అయిన శ్రీపాద రావు గ్రామ సర్పంచ్ స్థాయి నుండి ప్రారంభించి ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్ పదవి వరకు ఎదిగిన అరుదైన ప్రజానాయకుడని కొనియాడారు. సాధారణ ప్రజల సమస్యలను శాసనసభలో గళమెత్తి ప్రస్తావించి, సభా పరిపాలనలో నిష్పక్షపాత ధోరణి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. రైతులు, కార్మికులు, బడుగు-బలహీన వర్గాల సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న కట్టుబాటు యువతకు ఆదర్శమని అన్నారు. అలాగే ఆయన అడుగుజాడల్లోనే తెలంగాణ రాష్ట్రంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు రాష్ట్రాన్ని ఐటీ రంగంలో అభివృద్ధి పరుస్తూ అన్ని శాఖల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, స్థానికంగా టి పి సి సి జనరల్ సెక్రటరీ శ్రీను బాబు ప్రజల మధ్య ఉంటూ ప్రతి ఎన్నికలో విజయమే లక్ష్యంగా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వారు శ్రీపాదరావు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న వారని తెలిపారు. వైస్ శ్రీను ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, జనరల్ సెక్రెటరీ వికాస్ కుమార్ యాదవ్, జనరల్ సెక్రటరీ లక్ష్మీపతి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ దాస్, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్, సెక్రెటరీ నవీన్, పిట్ సెక్రెటరీలు ఆంజనేయులు, నారాయణ, అనిల్, పైడిపల్లి అశోక్ గౌడ్, మహిళా నాయకులు , స్వప్న , దేవ కర్ర, సుభద్ర, లావణ్య, రాజ్య లక్ష్మి, సులోచన, రాజేశ్వరి, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వంగా వీరస్వామి, నారాయణ రెడ్డి, తాటి రాజయ్య, గద్దం వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు




**గోదావరిఖని, జనంసాక్షి సోమవారం అర్జీ.1** జియం కార్యాలయం సమావేశ హాలు నందు మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యస్ ఓ టు జియం శ్రీ చంద్రశేఖర్ గారు ముఖ్య అతిథిగా హాజరై శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యస్ ఓ టు జియం చంద్రశేఖర్ మాట్లాడుతూ దుద్దిళ్ళ శ్రీపాదరావు మంథని వాస్తవ్యులు ధన్వాడ కు చెందిన వారని వారు గత ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పనిచేశారని వారు శాసనసభను క్రమబద్ధంగా నడపడంలో ప్రత్యేక గుర్తింపు పొందారని, సభ్యుల మధ్య న్యాయంగా వ్యవహరించి స్పీకర్‌గా మంచి పేరు పేరొందారని తెలిపారు. వారు సభ నియమాలు, ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి ఎంతగానో కృషి చేశారని వారు ప్రజల మనిషిగా శాంత స్వభావంతో న్యాయనిర్ణయాల్లో నిష్పక్షపాతంవహిస్తూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసిన నాయకుడు అని తెలిపారు. వారు శాసనసభ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి అని వారు స్పీకర్‌గా చేసిన సేవలు ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్రలో గుర్తుండిపోయేలా చేశాయని తెలిపారు. మరియు ఆయన ప్రజాస్వామ్య వ్యవస్థకు చేసిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి జీ.ఎం ఆఫీస్ పిట్ సెక్రెటరి ఇ.రాజు, సీఎంఒఏఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, సీనియర్ పివో హన్మంతరావు, జియం ఆఫీస్ ఉద్యోగులు అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యపై రాజకీయ కక్షలు సహించం

### బిఆర్ఎస్వి నాయకులు రవి గౌడ్ ఆగ్రహం

**సిరిసిల్ల టౌన్ మార్చి 3(జనం సాక్షి)**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పుకోసమే విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి పనిచేస్తున్నారని. ఇది కేవలం పరిపాలనా నిర్ణయం కాదని, స్పష్టమైన రాజకీయ ప్రతీకార చర్య అని బి.ఆర్.ఎస్.వి నాయకులుకంచర్ల రవి గౌడ్ మండిపడ్డారు. సోమవారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవిగౌడ్ మాట్లాడారు. తెలంగాణ విద్యారంగాన్ని స్వర్ణయుగంగా మలిచిన మహానాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పై కక్షతోనే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగంపై దాడి చేస్తోందని విమర్శించారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలనే రాజకీయ కుట్రలో భాగంగానే గురుకులాలు, విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థలపై అనవసర వివాదాలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్కరణలను బలహీనపరచడం వెనుక స్పష్టమైన రాజకీయ కోణం ఉందని తెలిపారు. ఇది అభివృద్ధి వ్యతిరేక దృక్పథమే కాకుండా, సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కక్షతో పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే ప్రయత్నాలు చేస్తే, అది రాజకీయంగా తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. విద్యారంగాన్ని రాజకీయ కక్ష సాధింపుల వేదికగా మార్చితే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలతో సమాధానం ఇస్తుందని స్పష్టం చేశారు. విద్యపై రాజకీయాలు ఆపి కేసీఆర్ చేసిన అభివృద్ధిని కాపాడుదామని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో నాయకులు మట్ట శ్రీనివాస్, ఎస్ కె అఫ్రోజ్,ఆరెల్లివినయ్ పాల్గొన్నారు.




# హోలీ పండుగను సురక్షితంగా, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలి. ఎస్సై గణేష్



**ముస్తాబాద్ మార్చి 2 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షిత వాతా వరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకో వాలని ఎస్సై గణేష్ సూచించారు. హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోకుండా పోలీస్ శాఖ తరపున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ , స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడంవంటిచర్యలుప్రమాదకరమని,వీటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నరు. మైనర్లు వాహానాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, ఇతర మతాల వారిని గౌరవిస్తూ మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.



## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో

**మంథని, ( జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా గుంజపడుగు గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో శ్రీజా రెడ్డి సోమవారం పరిశీలించారు. ఆమె వెంట గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య బానేష్ , ఉపసర్పంచ్ ఎలక లక్ష్మీ - సదానందం, వార్డు సభ్యులు ఉన్నారు.

## జమ్మికుంట లో ఘనంగా శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు..

**జమ్మికుంట, మార్చి 2 (జనంసాక్షి):**
జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి)లో సోమవారం స్వర్గీయ శ్రీ పాదరావు 89వ జయంతి వేడుకలను పురస్కరించుకొని జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గాంధీ చౌరస్తాలో వారి చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుంకరి రమేష్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ పాద రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం ధన్వాడ గ్రామంలో 1935 మార్చి 2 లో జన్మించారని, వారు మంతినిలో పదవ తరగతి వరకు విద్యాభ్యాసం పూర్తి చేశారని, ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వెళ్లారని, ఆ తర్వాత అదిలాబాదులో పంచాయతీ ఇన్స్పెక్టర్ గా పని చేశారన్నారు.పంచాయతీ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నందున గ్రామ పరిపాలనపై స్పష్టమైన అవగాహన కలగడంతో పేద ప్రజలకు ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో నాగపూర్ లో న్యాయ శాస్త్రం చదివి న్యాయవాదిగా సేవలందించారన్నారు. రైతు కష్టాలు పల్లె ప్రజల ఆవేదనలు ఆయనకు ప్రత్యక్ష అనుభవాల య్యాయన్నారు.రాజకీయాల్లోకి రావాలనే ఆలోచన లేనప్పటికీ ఆ ప్రాంత ప్రజలు శ్రీపాదరావు నాయకత్వాన్ని కోరగా, ఆయన వరుసగా రెండుసార్లు సర్పంచిగా ఎన్నికై, మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా, మంథని ల్యాండ్ మార్ట్ గేజ్ బ్యాంకు చైర్మన్ గా పనిచేశారన్నారు.1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయనకు లభించిన అత్యున్నత గౌరవం అని చెప్పక తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు సారంగపాణి, ఫిషరీష్ రాష్ట్ర కమిటీ సభ్యులు పింగిలి రాకేష్, మరియు జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్స్ చందారాజు,దిడ్డి రాము, ఒగ్గు రమేష్ ,మాచర్ల రాజు గౌడ్, కుతాడి తిరుపతి,పాతకాల మౌనిక అనిల్,యాట్ల సునీత అశోక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎండి సలీం, ఎగ్గని శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజ్,ఎండి సజ్జు, పంజాల అజయ్, పాతకాల రమేష్,శ్రీకాంత్, దొడ్డే సదానందం,రాజు, పవన్, ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీపాద రావు చేసిన సేవలు మరువలేనివి

### విగ్రహానికి నివాళులర్పించిన శ్రీను బాబు

**మంథని, (జనంసాక్షి) :**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని, ప్రభుత్వం వారి సేవలను గుర్తించి అధికారంగా 89 వ జయంతి వేడుకలను నిర్వహించడం చాలా సంతోషకరమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. సోమవారం మంథని పట్టణంలో నిర్వహించిన శ్రీపాద రావు జయంతి వేడుకల్లో శ్రీను బాబు పాల్గొన్నారు. అనంతరం మంథని పట్టణంలోని శ్రీపాద రావు విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళు లార్పించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ... ఎమ్మెల్యేగా, స్పీకర్ ఉన్న కాలంలో మంథని నియోజకవర్గం అభివృద్ధికి ఎంతగానో తోడ్పాడ్డారు. మంథని అభివృద్ధి పనులకు వారు ఎంతగానో కృషి చేశారని అన్నారు. అదే విధంగా పేద, బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం సేవ చేశారని గుర్తు చేశారు. తన తండ్రి శ్రీపాద రావు ఆశయ సాధన కొరకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు. అనంతరం స్థానిక మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రేడ్లను స్థానిక బస్టాండ్లో మజ్జిక ప్యాకెట్లు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ చేసి వారిని అభినందించారు. శ్రీపాద రావు ఆశయాలను కొనసాగిస్తూ.. ప్రజా సేవలో ముందుండడం ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, ఎస్సీ సెల్ మంథని డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.





## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ముత్తారం మార్చి 02(జనంసాక్షి )**
పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామానికి చెందిన చంద మొగిలి అనే గ్రామపంచాయతీ కార్మికుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు.సోమవారం గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య స్థానిక నాయకులతో కలిసి వెల్లి మృతిని చిత్రపటం పూలమాలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.15,000 నగదు,25 కేజీల బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొగిలి చాలా మంచివారిని మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు.వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా సర్పంచ్ ఉంటారని తెలిపారు.



## లక్ష్మీ నరసింహస్వామి జాతరకు హాజరైన చల్మెడ

**కథలాపూర్, మార్చి 2(జనంసాక్షి)**
కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో లక్ష్మి నరసింహస్వామి జాతరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మినరసింహా రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.మరియు తక్కళ్లపెల్లి వెంకటేశ్వరా స్వామి జాతర మరియు ఇప్పపెల్లి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి కళ్యాణ మహోత్సవం మరియు జాతర నిర్వహించరు ఈ కార్యక్రమంలో సర్పంచు లు రాజగంగారాం సాంబ నవీన్ ఉపసర్పంచ్ లింగగౌడ్ విజయ్ గౌడ్ ఉన్నారు వారి వెంట సీనియర్ నాయకులు మామిడిపల్లి రవి, పోతు శేఖర్, గండి తిరుపతి, సాగర్ రావు, సత్యం, లింబాద్రి, మోహన్ రెడ్డి, గంగాధర్, కిరణ్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# నేరం చేశారా జైలు జీవితం అనుభవించాల్సిందే

- **హత్య చేసిన నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి రూ.10,000/- జరిమానా విధింపు**
- **నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 2 (జనంసాక్షి)**
పిర్యాది దారుడు బోయ పెద్ద నరసయ్య ఆరేపల్లి మండలం పాల్వంచ,2024 మార్చి 26 నాడు ఉదయం 7:00 గంటలకు తన కొడుకు బోయ నవీన్ కుమార్ మృతుడు వయసు 23 సం, వృత్తి ఆటో డ్రైవర్, తన భార్యను తీసుకొని ఆటోలో తన వ్యవసాయ భూమి వద్ద తన భార్యను వదిలి తిరిగి కామారెడ్డి వెళ్తుండగా, రామేశ్వర్‌పల్లి గ్రామ శివారులో ముత్తా గౌడ్ పొలం వద్దకు చేరుకోగానే, తన కొడుకు నడుపుతున్న ఆటో టీఎస్ 02 యు ఏ 5033 గల దానిని తమ గ్రామానికి చెందిన బోనగిరి మధు రాజులు మరియు ప్రభాకర్ అనే వ్యక్తులు ఆటోను అడ్డగించి ఆటోలోని ముత్తా గౌడ్ పొలంలోకి లాగి, పాత గొడవలు మనసులో పెట్టుకొని, కూరగాయలు కోసే కత్తితో తన కొడుకును చాతి పైన, కడుపులో, మెడపైన, ఎడమ చేతి పైన దాడి చేయగా తీవ్ర రక్తస్రావం చెంది అక్కడికక్కడే మృతి చెందినాడు. ఇట్టి విషయంలో దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు పిర్యాది దారుడు పిర్యాది ఇవ్వగా, దేవునిపల్లి పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఆటో డ్రైవర్ హత్య కేసు విషయంలో వివరాల్లోకెళ్తే, మృతుడు బోయ నవీన్ కుమార్ (23), వృత్తి ఆటో డ్రైవర్, మరియు నిందితుడైన భువనగిరి మధు గతంలో స్నేహితులు. అయితే, గత కొంతకాలంగా నవీన్ ప్రవర్తన మధు కుటుంబ సభ్యులకు ఇబ్బందికరంగా మారింది. తన కుటుంబ గౌరవానికి భంగం కలుగుతోందని భావించిన మధు, నవీన్‌ను పలుమార్లు హెచ్చరించి, తన ప్రవర్తన మార్చుకోవాలని సూచించాడు. అయినప్పటికీ నవీన్ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో, మధు తన అన్న ప్రభాకర్‌తో కలిసి నవీన్‌ను అడ్డుతొలగించు కోవాలని. పథకం రచించాడు.పథకం ప్రకారం మార్చి 26, 2024న ఉదయం నవీన్ తన ఆటోలో తన తల్లిని పొలం వద్ద వదిలి తిరిగి వస్తుండగా, రామేశ్వర్‌పల్లి గ్రామ శివారులోని ముత్తాగౌడ్ పొలం వద్ద నిందితులు అతడిని అడ్డగించారు. అనంతరం అన్నదమ్ములిద్దరూ కలిసి నవీన్‌ను పొలంలోకి బలవంతంగా లాక్కెళ్లి, కూరగాయలు కోసే కత్తితో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో నవీన్‌కు తీవ్ర గాయాలు కావడంతో, అతను అక్కడికక్కడే మృతి చెందాడు.పరిశోధనలో భాగంగా పిర్యాది ఇంటివారిని చుట్టుపక్కల వారిని విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తులు అయిన బోనగిరి మధు రాజులు, ప్రభాకర్ లను అరెస్టు చేయడం తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గౌ. డా. సిహెచ్ వి ఆర్ ఆర్ వర ప్రసాద్ నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి రూ.10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.
పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్ గౌడ్, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి ప్రస్తుత కామారెడ్డి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామన్ మరియు అప్పటి ఎస్ఐ జి. రాజు, ప్రస్తుత ఎస్ఐ రంజిత్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ రాజయ్య, ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడీఓ కె. రవికుమార్ గార్లును జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో మార్చి 2(జనంసాక్షి)**
మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూమాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి నిష్పక్షపాతంగా వ్యవహరించిన గొప్ప ప్రజా నాయకుడని తెలిపారు. స్పీకర్ హోదాలో ఆయన చూపిన క్రమశిక్షణ, పారదర్శకత మరియు నైతిక విలువలు ప్రజాప్రతినిధులకు ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన చిరస్మరణీయులని అన్నారు. ఈతరం యువత ఆయన సేవాభావం, నాయకత్వ లక్షణాలు మరియు ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నాయకుల ప్రధాన కర్తవ్యమని తెలిపారు.మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, జెడ్పి సి ఈ వో గౌతమ్ రెడ్డి, డి.ఆర్.డి.వో రఘువరన్, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి కె. రాజ్ కుమార్, బి సి వెల్ఫేర్ అధికారి సునీత, డి.సి.వో మనోజ్ కుమార్, డి ఈ వో కె. రాము, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి రవి కుమార్, డి.పి.ఆర్.వో పి. నరేష్, జిల్లా స్థాయి అధికారులు, వివిధ స్థాయిల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.





## మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు చేయాలి

## కలెక్టర్ కి వినతిపత్రం

**కథలాపూర్, మార్చి 2(జనంసాక్షి)**
జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం రోజున జగిత్యాల జిల్లా రైతాంగం తరపున జిల్లా కలెక్టర్ కు మొక్కజొన్న కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ప్రస్తుతం 31 వేల ఎకరాలలో మొక్కజొన్న సాగు అయింది పంట రైతు చేతికి వచ్చినందున వెనువెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారుల చేతుల మోసపోకుండా చూడగలరని తెలియజేశారు గత ఖరీఫ్ డిజైన్లు సంబంధించిన సుమారు 6000, క్వింటళ్లకు మొక్కజొన్న సంబంధచిన నిధులు మార్కుపేడ్ నుండి విడుదల చేయాలనీ తెలియజేశారు. రైతు భరోసా రుణాలు వెనవెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు గత రబీ సీజను లో అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పంచగలరు అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో పాలుగోన్న జిల్లా అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి, పన్నాల తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులు –మిట్టపెల్లి తిరుపతి రెడ్డి, బద్ధం మహేందర్ రెడ్డి, ముస్కు మురళీధర్ రెడ్డి,మారు జనార్దన్ మరియు రైతులు పాలొగొన్నారు.



## విజేతలకు బహుమతులు అందజేత

**ముత్తారం మార్చి 02(జనంసాక్షి)**
మాజీ సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగాపెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామంలో గత పది రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కమాన్ పూర్ మండల జూలపల్లి జట్టు మంచి ప్రతిభ కనబరచి మొదటి స్థానన్ని, లక్కారం జట్టు ద్వితీయ స్థానాన్ని గెలుచుకున్నారు.సోమవారం స్థానిక సర్పంచ్ అత్తే చంద్రమౌళి ఆధ్వర్యంలో గెలుపొందిన విజేతలకు బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ గుజ్జుల రాజిరెడ్డి బహుమతులతో పాటు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ సర్పంచ్ మంథని చంటి, జూలపల్లి సర్పంచ్ పోలు దాసరి సాయి కుమార్,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు పప్పు చంద్రమౌళి, మాధసి రమేష్, బర్ల కొమురయ్య, సాల్లూరి రాజ్ కుమార్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

## సాలూరలో ఘనంగా కుస్తీ పోటీలు

**బోధన్, మార్చి 2 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంలో సోమవారం హోలీ పండుగను పురస్కరించుకొని కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామ పటేల్ వెంకట్ పటేల్ ఆధ్వర్యంలో సర్పంచ్ సొక్కం లావణ్య, గ్రామస్తుల సమక్షంలో కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించారు. కుస్తీ పోటీలలో బోధన్ ఉమ్మడి మండలాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి మల్ల యోధులు వచ్చి కుస్తీ పోటీలలో పాల్గొన్నారు. జాతర సందర్భంగా ఎంతో మంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద వెంకట్ పటేల్, గ్రామ సర్పంచ్ సొక్కం లావణ్య రవి, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**బోధన్ పట్టణంలో..**

అలాగే బోధన్ పట్టణంలోని 15వ వార్డులో నిర్వహించిన కుస్తీ పోటీలు ప్రతీ ఒక్కరినీ అలరించాయి. 15వ వార్డు కౌన్సిలర్ గుమ్ముల అశోక్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇసుక డాంపుల పై దాడులు




**కథలాపూర్ మార్చి 2(జనం సాక్షి )**
కథలాపూర్ మండలంలోని గంభీర్ పూర్ బొమ్మన గ్రామాలలో ఇసుక డంబులపై జిపిఓ విద్యాసాగర్ తో మైనింగ్ పై దాడులు నిర్వహించడం జరిగింది అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసులు బుక్ చేయడం జరిగింది.

# న్యూ ఏజ్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో విస్డం స్కూల్ లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు

**○విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకోండి ○మోటివేషనల్ స్పీకర్స్ బోయిని సంపత్, బోయిన శ్రవణ్,సాగర్**




**చిగురు మామిడి మార్చి2 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి విస్ హైస్కూల్లో విద్యార్థులకు లక్ష్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.అగ్రగామి భారతం కోసం మాజీ రాష్ట్రపతి కలలు గన్న కలలని నిజం చేయడం కోసం ప్రతి విద్యార్థి తమ వంతు కృషి చేయాలని వ్యక్తిత్వ వికాస శిక్షకులు సంపత్.శ్రవణ్సాగర్ లు అన్నారు.ఈ రోజు చిగురుమామిడి మండలం లోని బొమ్మనపల్లి గ్రామంలో ఉన్న విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఒక్క రోజు సంపూర్ణ వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ లు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో స్కూల్ లో నీ ఎనిమిది తొమ్మిది.పదవ తరగతి పిల్లలు ఎంతో శ్రద్ధతో పాల్గొన్నారు.కార్యక్రమం లో భాగంగా శిక్షకులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తనలో ఉన్న భయాన్ని తీసివేసి జీవితం లో ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలని. ఆ లక్ష్యాన్ని సాధించడానికి సరైన ప్రణాళిక వేసుకోవాలని ముఖ్యంగా పదవ తరగతి పిల్లలు పరీక్షలు అంటే భయాన్ని పక్కకు పెట్టీ ఎక్కువ మార్కులు సాధించడానికి పట్టుదలతో ప్రయత్నించాలని ఉన్నత మైన ర్యాంకు లు సాధించి తమ స్కూల్ కి తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి పౌరుడు నిజమైన దేశ చరిత్ర తెలుసుకోవాలని ఒకప్పుడు స్వర్ణ యుగంగా పిలవబడిన మన దేశం ప్రపంచానికి సున్నా నీ,ఆయుర్వేదాన్ని, శాస్త్ర చికిత్సను,కట్టడాల నిర్మాణాన్ని,పరిచయం చేసిన గొప్ప చరిత్ర కలిగిన భారత దేశ చరిత్రని తెలుసుకోవాలని, లక్ష్యాన్ని సాధించే సమయం లో ఎన్నో కష్టాలు భాదాలు అవమానాలు వచ్చిన వెనక్కి తగ్గకుండా ప్రణాళిక ప్రకారం అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని.నిరంతరం నేర్చుకోవాలనే ఆతృత ఉండాలని తల్లి దండ్రుల కష్టాన్ని ఎల్లప్పుడూ మర్చిపోవద్దు అని వాళ్ళు మనకు దైవాలతో సమానం అని మనకోసం వారు అహర్నిశలు ఎండ అనక వాన ఆనక ఏలా కష్టపడుతూ మనల్ని చదివిస్తున్నారు,అనే విషయం మర్చిపోవద్దు అని బాగ చదువుకోనీ మీరు అనుకున్న లక్ష్యం సాధించిన నాడు తల్లి దండ్రుల రుణము తీర్చుకున్న వాళ్ళు అవుతారని వ్యక్తి అభివృద్దే దేశ అభివృద్ధి అని.భారత దేశం సంస్కృతి సంప్రదాయాలలో ప్రపంచానికే ఆదర్శం అయిన దేశం అని. భిన్నత్వం లో ఏకత్వం కేవలం మన దేశం లో మాత్రమే కనబడుతుంది అని ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు దేశం కోసం విముక్తి కోసం పోరాడి వారి ప్రాణాలను సైతం అర్పించి మనకు స్వాతంత్ర్యం తీసుకువచ్చారని అలాంటి దేశాన్ని ఆ మహనీయుల ఆశయాలను మనం గౌరవించి దేశాన్ని ప్రపంచం లోనే అగ్రగామిగా నిలబెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.ఇలాంటి కార్యక్రమం ప్రతి స్కూల్ లో ఏర్పాటు చేస్తే విద్యార్థులకి ఎంతో మేలు కలుగుతుంది అని పిల్లలో చక్కని నడవడిక పెద్దల పట్ల గౌరవం అంతే కాకుండా జీవితం అంతే ఏంటి లక్ష్యాన్ని ఏలా చేరుకోవాలి మన జీవితం లో లక్ష్యం యొక్క ప్రాధాన్యత ఏంటి అని మంచి నాయకత్వ లక్షణాలు అలవడతయని పెద్దల పట్ల గౌరవం మాతృ దేవో భవ,పితృ దేవో భవ,ఆచార్య దేవో భవ అతిది దేవోభవ,అన్నదాత సుఖీభవ,లోకసమస్తూ సుఖినోభవంతు అనే భావన పిల్లలో ఏర్పదుతుంది అని ప్రిన్సిపాల్ మోర సత్యానారయణ,కరస్పాండెంట్ కంది సంధ్య అన్నారు.



# జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలి

## కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు



**కరీంనగర్ టౌన్ మార్చి 2 (జనంసాక్షి)** కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన చిత్రా మిశ్రా ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కోకన్వీనర్, జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఫెడరేషన్ డైరీనీ కలెక్టర్ కు అందించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొం టున్న ప్రధాన సమస్యలను కలెక్టర్ కు వివరించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాదె కరుణాకర్ రావు, నరేందుల ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి గుండి కిరణ్ గౌడ్, నాయకులు సుదర్శన్ రెడ్డి తదితరులు ఉన్నారు.



### వీణవంక లో అంగన్వాడి సెంటర్‌లో

# పిల్లలకు యూనిఫామ్ పంపిణీ

## గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన

**వీణవంక మార్చ్ 2 (జనంసాక్షి)**
వీణవంక మండలం కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో సోమవారం ఆరోగ్యలక్ష్మి నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా యూనిఫామ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతానికి ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని,గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు,ప్రీస్కూల్ పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా గుడ్లు,పాలు,పౌష్టికాహారం, బాలామృతం, కురుకురేలను అందిస్తూ,మహిళల ఆరోగ్య సంక్షేమానికి కృషి చేస్తుందని, గర్భిణీ మహిళలు,బాలింతలు,పిల్లలకు ఆరోగ్య సంరక్షణకు సరైన సమయంలో టీకాలు అందించాలని,అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించు కొని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందాలని,ప్రీస్కూల్ పిల్లలకు ఏక రూపు దుస్తులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటుగా,గ్రామ కార్యదర్శి యశోద, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం, ఆశాలు, ఆయాలు, గర్భిణీలు,బాలింతలు, ఫ్రీస్కూల్ పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 02(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన పి. ఓదెలు తనకు ఖానాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 48/38 లో వారసత్వంగా ఒక ఎకరం భూమి ఉందని, ఆ భూమి మరణించిన తన తండ్రి గారి పేరు మీద ఉందని, అట్ట భూమి తన పేరు మీద మార్చి పట్టా పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మంథని కు రాస్తూ క్షేత్రస్థాయిలో విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పెద్దపల్లి పట్టణం తిలక్ నగర్ కు చెందిన బి. శ్యామల తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ. హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం రంగంపల్లి కు చెందిన కే.కవిత తమ దివ్యంగులమని ఆ కోటాలో తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ. హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన బానోతు రాజేష్ నాయక్ సీఎం కప్పు క్రీడా పోటీలలో తన కుమారుడు బానోతు రెడ్యా నాయక్ కు గాయాలయిందని, అతని చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డివైఎస్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిగా ప్రతి పాఠశాల మెరుగైన మధ్యాహ్నం భోజనం అందించాలి

## కాచాపూర్ పాఠశాల సిబ్బందిని అభినందించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,మార్చి 02(జనంసాక్షి) :**
కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిగా ప్రతి పాఠశాల విద్యార్థులకు మెరుగ్గా మధ్యాహ్నం భోజనం అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్న భోజనం అందించడంలో మంచి పని తీరు కనపరిచి రాష్ట్రస్థాయి పురస్కారం పొందిన కాచాపూర్ పాఠశాల సిబ్బందిని అభినందించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం లో భాగంగా ఉత్తమ నిర్వహణ లో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశీలనలో మధ్యాహ్న భోజనం ఉత్తమంగా నిర్వహిస్తున్న మూడు పాఠశాలలకు రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు లభించగా , అందులో మన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల కాచాపూర్ ఉందని, ఇది మన జిల్లాకు ఎంతో గర్వకారణం అని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు అత్యుత్తమంగా ఎండిఎం నిర్వహణ జరగాలని కోరుతూ పాఠశాల సిబ్బందిని అభినందించారు. అనంతరం అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. పీఎం షేక్,జూలపల్లి మండల విద్యాధికారి సరస్వతి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీధర్ ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి లను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

# మానసిక వికలాంగుల పాఠశాలలో శ్రీపాదరావు జయంతి వేడుకలు

**పెద్దపల్లి,మార్చి 02(జనంసాక్షి) :**
మాజీ సభాపతి స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశిపాక ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థుల మధ్య కేక్ కట్ చేశారు.అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ శ్రీపాదరావు పేదలు,అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు మరువ లేనివని, ఆయన జయంతి వేడుకలను పిల్లల మధ్య జరుపు కోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈదునూరి విజయ్, దొడ్డుపల్లి రాజేష్, అభినయ్, శివ, సన్నీ, రాబర్ట్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేర బాధితులకు ఊరట

కామారెడ్డి జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా.సి హెచ్.విఆర్ఆర్ వరప్రసాద్, సైబర్ క్రైమ్ బాధితులకు ఉచిత ప్రభుత్వ న్యాయ సహాయం అందించాలని నిర్ణయించారు.సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బు కోల్పోయిన బాధితులు, ఆ నగదును తిరిగి పొందేందుకు ప్రక్రియలో భాగంగా సంబంధిత కోర్టులో పిటిషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. కావున, సైబర్ నేరాల వల్ల నగదు నష్టపోయి, ఆ మొత్తం బ్యాంక్ ఖాతాలలో ఫ్రీజ్ అయి ఉన్న బాధితులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. ఈ ప్రక్రియపై మరిన్ని వివరాల కోసం బాధితులు టోల్ ఫ్రీ నంబర్:15100 లేదా తమ సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా జిల్లా సైబర్ క్రైమ్ సెల్‌ను సంప్రదించవలసిందిగా కోరారు.

# మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మార్చి 02(జనంసాక్షి) :**
మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో డిసిపి రాంరెడ్డి తోలి కలిసి పాల్గొన్నారు. దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని,న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు.మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుద్దిల్ల శ్రీపాద రావు గారి జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ మొదటి సంవత్సర ఐదవ రోజు పరీక్ష ప్రశాంతం

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**

**- ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ / బాటని/ పొలిటికల్ సైన్స్ పరీక్షకు (97%) మంది విద్యార్థులు హాజరు**

**పెద్దపల్లి,మార్చి 02(జనంసాక్షి) :**
జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఐదవ రోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు.ఐదవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ / బాటని/ పొలిటికల్ సైన్స్ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (5780) మంది హాజరు కావాల్సి ఉండగా, (5613) మంది హాజరు కాగా,(167) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఐదవ రోజు 97 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

